## క్లుప్తంగా

### మెరుగైన విద్యుత్ సేవలే లక్ష్యం

**ఏలేశ్వరం:** గ్రామాల్లో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. పట్టణంలోని కోనేటిబడి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని నిర్ణయించారన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఏఈ సూర్యనారాయణ, పార్టీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, అలమండ చలమయ్య, తొండారపు రాంబాబు, సుంకర రాంబాబు, బుద్దా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### చికిత్స పొందుతూ యువకుడి మృతి

**ప్రత్తిపాడు:** కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు స్థానిక పోలీసులు గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే.. కిర్లంపూడి గ్రామానికి చెందిన వ్యాన్ డ్రైవర్ కదలి సాయి కిషోర్ (22) ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో చెరువు గట్టున ఈ నెల 19న పురుగుల మందు తాగాడు. స్థానికులు అతడిని కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తల్లి కృష్ణకుమారి ఇచ్చిన ఫిర్యాదుపై ప్రత్తిపాడు ఎస్సై ఎం.పవన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### సమగ్ర శిక్ష సిబ్బంది నిరసన

**ప్రత్తిపాడు:** వేతన వ్యత్యాసంపై రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ స్పష్టమైన ఆదేశాలిచ్చినప్పటికీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఆచరణకు నోచుకోవడం లేదని సమగ్ర శిక్ష సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ప్రత్తిపాడు మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఆర్‌ఎంటీ ప్రతినిధి ఇ.రాంజీ ప్రసాద్ మాట్లాడుతూ బేసిక్ వేతనాన్ని రూ.23,500గా చూపిస్తూ రూ.21,500 మాత్రమే చెల్లిస్తున్నారని, దీనివల్ల ప్రతి నెలా రూ.2 వేలు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతన వ్యత్యాసం సరిచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఆర్‌ఎంటీ సంఘ నాయకుడు రాంజీ ప్రసాద్, ఎంఐఎస్ సంఘ నాయకుడు పట్టాభి రామయ్య, సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎ.రామకృష్ణ, గళ్లా శ్రీను, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**గండేపల్లి:** విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందినట్టు స్థానిక ఎస్సై గణేష్ కుమార్ గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే...కడియం మండలం జేగురుపాడుకు చెందిన పంజాపు చక్రవర్తి (15) గండేపల్లిలోని కొప్పుల వీరన్నరెడ్డి ఆయిల్ పామ్ తోటలో కూలి పనికి వచ్చాడు. పామాయిల్ గెలలు కోస్తుండగా ప్రమాదవశాత్తూ 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి తలుపులయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

**తొండంగి:** మండలంలోని పెరుమాళ్లపురం పంచాయతీ హుకుంపేట గ్రామశివారులో గుర్తు తెలియని యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు తొండంగి ఎస్సై జి.వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. సుమారు 25 ఏళ్ల వయసు కలిగిన యువకుడు గ్రామ శివారు సరుగుడు తోటలోని తాటిచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడు 5.4 అడుగుల ఎత్తు, సిమెంట్ కలర్ నెక్ బనియన్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడన్నారు. మృత దేహాన్ని తుని ఏరియా ఆసుపత్రిలో మార్చురీకి తరలించామన్నారు. ఆచూకీ తెలిసిన వారు 94409 04847 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

### అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**గండేపల్లి:** అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందినట్టు స్థానిక పోలీసులు గురువారం తెలిపారు. మండలంలోని జెడ్.రాగంపేట బావిశెట్టివాని చెరువులో సుమారు 40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృత దేహాన్ని నీలాద్రిరావుపేట, జెడ్.రాగంపేట గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చెరువులో ఉన్న మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడు సమీప గ్రామానికి చెందిన వ్యక్తి అయ్యి ఉండవచ్చని, గత కొంత కాలంగా మతిస్థిమితం లేనట్టుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

### చికిత్స పొందుతూ..

**గండేపల్లి:** చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు స్థానిక పోలీసులు గురువారం తెలిపారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని సూరంపాలేనికి చెందిన బి.నాగేశ్వరరావు (40) కుటుంబ కలహాల నేపథ్యంలో ఇటీవల పురుగు మందు తాగాడు. బంధువులు అతడిని చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


తునిలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ సుధారాణి, నాయకులు


లింగంపర్తిలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు


జగ్గంపేట భవిత స్కూల్‌లో విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్లు అందజేస్తున్న ఒమ్మి రఘురాం


గోకవరంలో దివ్యాంగులకు పరికరాలు అందజేసిన ఎంపీపీ శ్రీవల్లి, నాయకులు

# ఊరూవాడా పుట్టిన రోజు పండగ

- సీఎం జగన్ జన్మదిన వేడుకలు
- జోరుగా సేవా కార్యక్రమాలు
- గ్రామాల్లో పండగ వాతావరణం

**సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో ఘనంగా జరిగాయి. గ్రామాల్లోని వైఎస్సార్ సీపీ నాయకులు కేక్ చేసి సంబరాలు జరిపారు. విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.**


జగ్గంపేటలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, నాయకులు


శంఖవరంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్

**ఏలేశ్వరం:** సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని వినాయకుని గుడి వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, అలమండ చలమయ్య, సామంతుల సూర్యకుమార్, పైల విజయ్‌కుమార్, సుంకర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**మహిళలకు చీరల పంపిణీ**

సీఎం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ఆధ్వర్యంలో లింగంపర్తిలో 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తొలుత సీఎం జగన్ బర్త్ డే కేక్‌ను మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు కట్ చేశారు. పార్టీ నాయకులు వాసిరెడ్డి జమీలు, వరుపుల వెంకటలక్ష్మి, వరుపుల సూరిబాబు, వరుపుల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

**తుని:** స్థానిక శ్రీరామా సెంటర్లో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి, రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్‌పర్సన్ పురుషోత్తం గంగా భవానీ కట్ చేశారు. పార్టీ నాయకులు సంబరాలు జరిపారు తొలుత దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామర్తి మహేష్, జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, జెడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు బోడపాటి శ్రీను, పార్టీ తుని పట్టణశాఖ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, గాంధీసత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పోతుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**రౌతులపూడి:** స్థానిక మార్కెట్ సెంటర్లో వైఎస్ ఎంపీపీ వాసిరెడ్డి లక్ష్మీభాస్కరబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జిగిరెడ్డి శ్రీను ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏఎంసీ చైర్‌పర్సన్ జిగిరెడ్డి రమణమ్మ కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కటారి అర్జునమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎస్.సాయి, డీసీసీబీ డైరెక్టర్ పులి మధు తదితరులు పాల్గొన్నారు.

**తొండంగి:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి నాగం గంగబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఏవీ నగరం జెడ్పీ హైస్కూల్లో వైఎస్సార్ సీపీ బీసీ రాష్ట్ర కార్యదర్శి కొయ్యా మురళీకృష్ణ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, ఎంపీడీఓ పసపులేటి సతీష్, పార్టీ నాయకులు దడాల విజయ్, అంగుళూరి సుశీలరాణి, పార్టీ మండల కన్వీనర్ బద్ది నూకరాజు, యాదాల చక్రి, రౌతు శివ, మడికి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

**శంఖవరం:** మండలవ్యాప్తంగా ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శంఖవరంలో పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే పర్వత ప్రసాద్, ఎంపీపీ పర్వత రాజబాబు కట్ చేశారు. అనంతరం విద్యార్థులు, వృద్ధులకు పాలు,రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పది కాలాల పాటు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఆయన సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పర్వత సత్యనారాయణ, చింతనీడి కుమార్, కొండమూరి చంటిబాబు, అడపా వీరబాబు, పడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**అనాథలు, వృద్ధులకు అన్నదానం**

**తుని రూరల్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం మాదిగ రక్షణ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆరుగుల మోసే ఆధ్వర్యంలో అనాథలు, అభాగ్యులకు అన్నదానం చేశారు. తుని మండలం, పట్టణంలోని అనాథలు, వృద్ధులకు భోజనం ప్యాకెట్లు అందించారు. కార్యక్రమంలో కుందూరు ప్రేమ్ కుమార్, గడ్డం శంకరయ్య, కొప్పుల గణేష్, శ్రీను, లోవరాజు పాల్గొన్నారు.

**అన్నవరం:** స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల కుమారరాజా, శంఖవరం వైస్ ఎంపీపీ ధారా వేంకట రమణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ప్రత్తిపాడు:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్ ఆధ్వర్యంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ గుడాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు మొక్కలను నాటారు. పంచాయతీ కార్యదర్శి ద్విభాష్యం శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ, పార్టీ నాయకులు ఆకుల వీరబాబు, పత్రి రమణ, గుడాల వెంకటరత్నం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోళ్ళ జయశేఖర్ పాల్గొన్నారు.

**గోకవరం:** స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎంపీపీ సుంకర శ్రీవల్లి కట్ చేశారు. అనంతరం దివ్యాంగులకు వీల్ చైర్లు, చెవిటి పరికరాలు పంపిణీ చేసి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు సుంకర వీరబాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, నాయకులు దాసరి చినబాబు, సుంకర వెంకటరమణ, నరాలశెట్టి సర్యయ్య, సమ్మెటి నాని, తోలేటి రాంప్రసాద్ పాల్గొన్నారు.

**కిర్లంపూడి:** స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద స్థానిక వైఎస్సార్ సీపీ నేత పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, యల్లపు నానాజీ, శరకణం సంతోష్, నైదాన రఘు, దాడి పెదబుజ్జి, సంగన వెంకటేశ్వరావు, బిళ్లకుర్తి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

**కోటనందూరు:** స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎంపీపీ లగుడు శ్రీనివాసు ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి సీఎం జగన్ కొత్త ఒరవడిని తీసుకు వచ్చారన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పాలన సాగిస్తున్న సీఎం జగన్‌కు ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకుల నడుమ భారీ కేక్ కట్ చేశారు. మండలంలోని 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. స్థానిక పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. సొసైటీ అధ్యక్షుడు గొర్లి రామచంద్రరావు, లోవదేవస్థానం మాజీ చైర్మన్లు లాలం బాబ్జీ, బొంగు ఉమారావు పాల్గొన్నారు.


రౌతులపూడి సీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


ప్రత్తిపాడులో సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ కాంతి సుధాకర్, నాయకులు


కిర్లంపూడిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


తొండంగిలో కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


కోటనందూరులో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసు

## పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటా

**జగ్గంపేట/గండేపల్లి:** పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం జగ్గంపేటలో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు, కొండపోడు భూముల రైతులకు భూహక్కు పత్రాలను అందజేశారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జనపరెడ్డి బాబు, ఎంపీపీలు అత్తులూరి నాగబాబు, తోట రవి, జేసీఎస్ మండల కన్వీనర్, గ్రామ ఉప సర్పంచ్ బండారు రాజా, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు పెద్దాడ రాజుబాబు పాల్గొన్నారు. వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం ఆధ్వర్యంలో జగ్గంపేట భవిత స్కూల్‌లో విద్యార్థులకు చాక్లెట్స్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఒమ్మి బింధుమాధవి, మండల సేవాదళ్ కన్వీనర్ కిలపర్తి వీరబాబు, పార్టీ నేతలు కాపవరపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.గండేపల్లిలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు ఆధ్వర్యంలో పార్టీ నేతలు కేక్ కట్‌చేసి సంబరాలు జరిపారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు మద్దిపట్ల రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ తాళ్లూరి మధు, గండేపల్లి సొసైటీ అధ్యక్షులు కేతిన బాబి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలతో మెరుగైన సేవలు


నెల్లిపూడిలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్

**ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్**

**శంఖవరం:** గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని నెల్లిపూడిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల ద్వారా లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సర్పంచులు నరాల శ్రీలత, నకురు గుర్రాజు, శెట్టిబత్తుల కుమార్‌రాజా, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరాల శ్రీను, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు ఈగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సారథికి అండగా నిలుద్దాం


లింగంపర్తిలో డిజిటల్ బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


లంపకలోవలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

**ఏలేశ్వరం:** రాష్ట్రం పేదలకు సీఎం జగన్‌తోనే ఆర్థిక భరోసా లభిస్తుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అడపా పార్థసారథి అన్నారు. మండలంలోని లింగంపర్తిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం-2లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలను తెలిపే డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. మెయిన్ సెంటర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.

**ప్రత్తిపాడు:** సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉందామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు అన్నారు. మండలంలోని లంపకలోవలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను తెలిపే డిజిటల్ బోర్డును వీరబాబు ఆవిష్కరించారు. తొలుత పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ మండల జేసీఎస్ కన్వీనర్ రామిశెట్టి చినబాబు, వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను, మండల కో ఆప్షన్ సభ్యుడు గంటా మహాలక్ష్మీరావు, సొసైటీ అధ్యక్షుడు గొంతిన సురేష్ పాల్గొన్నారు.

**తొండంగి/రౌతులపూడి:** మండలంలోని కృష్ణాపురంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో సంక్షేమ పథకాల వివరాలను తెలిపే డిజిటల్ బోర్డును, పార్టీ జెండాను వైస్.ఎంపీపీ నాగం గంగబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు ఆవిష్కరించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలు వివరించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గాబు రాజు, పార్టీ నాయకులు దడాల విజయ్‌బాబు, అంగుళూరి సుశీలరాణి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దూళ్లిపూడి ఆంజనేయులు, మండల సమన్వయ కమిటీ సభ్యుడు బెక్కం చంద్రగిరి, సర్పంచ్ కందా శ్రీధర్ పాల్గొన్నారు. అలాగే రౌతులపూడి మండలం గంగవరంలో గురువారం వై ఏపీ నీడ్స్ కార్యక్రమం నిర్వహించారు.

# విద్యకు అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

**జగ్గంపేట:** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. జగ్గంపేట హైస్కూల్‌లోని 8వ తరగతి విద్యార్థులకు గురువారం ఎమ్మెల్యే టాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన బడి నాడు–నేడు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, జేసీఎస్ మండల కన్వీనర్, ఉప సర్పంచ్ బండారు రాజా తదితరులు పాల్గొన్నారు.

**ఏలేశ్వరంలో...**

**ఏలేశ్వరం:** విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంఈఓ బి.అబ్బాయి అన్నారు. స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలన్నారు. విద్యార్థులకు ట్యాబ్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, అలమండ చలమయ్య, సామంతుల సూర్యకుమార్, పైల విజయ్ కుమార్, డేగల వెంకటరమణ, సుంకర రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పెద్దనాపల్లిలో విద్యార్థులకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ట్యాబ్‌లు అందజేశారు.


జగ్గంపేటలో విద్యార్థులకు టాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, తదితరులు

**గండేపల్లి:** మండలంలోని గండేపల్లి, మల్లేపల్లి జెడ్పీ హైస్కూళ్లలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు గురువారం ఎంపీపీ చలగళ్ల దొరబాబు టాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొమ్మ శ్రీను, వైఎస్సార్ సీపీ నేతలు బలిరెడ్డి గంగరాజు, వీరబాబు పాల్గొన్నారు.

**రౌతులపూడి:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ జి.రాజ్యలక్ష్మి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకా లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సాయి, సర్పంచ్ కటారి అర్జునమ్మ, ఎంఈఓ గాడి కొండబాబు, హెచ్‌ఎం కె.రాంబాబు పాల్గొన్నారు.

**కిర్లంపూడి:** స్థానిక కొక్కొండ రామశేషగిరిరావు పంతులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. 8వ తరగతి చదువుతున్న 195 మంది విద్యార్థులకు మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి ట్యాబ్‌లు అందజేశారు.

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**ప్రత్తిపాడు:** కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు బెహరా రాజరాజేశ్వరి అన్నారు. ప్రత్తిపాడు జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. పాఠశాలలోని 135 మంది 8వ తరగతి విద్యార్థులకు ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్‌తో కలిసి ఆమె ట్యాబ్‌లను అందజేశారు. మండలంలో 820 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు దశలవారీగా ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్టు ఎంఈఓ వి.రాజబాబు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సీంద్రపు భాస్కరరావు, యోగా గురువు తాతపూడి బుజ్జి, వైఎస్సార్ సీపీ నాయకులు బెహరా దొరబాబు, పత్రి రమణ, పినిశెట్టి ప్రకాష్ పాల్గొన్నారు.

### అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

**తుని:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి గురువారం భూమిపూజ చేశారు. స్థానిక పాలూరి పెట్రోల్ బంకుకు ఎదురుగా జీఎన్‌టీ రోడ్డులో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర, రోడ్లు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా సహకారంతో తొమ్మిది అడుగుల అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు చైర్‌పర్సన్ సుధారాణి తెలిపారు. రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్‌పర్సన్ పురుషోత్తం గంగా భవానీ, వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామర్తి మహేష్, పార్టీ తుని పట్టణశాఖ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, జెడ్‌ఆర్‌యూసీసీ సభ్యుడు బోడపాటి శ్రీను పాల్గొన్నారు.

**సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన**

**తుని రూరల్:** ఎస్.అన్నవరంలో పరిధిలో అరబిందో ఫార్మా కంపెనీ సౌజన్యంతో సిమెంట్ రోడ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని తుని ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పోతుల లక్ష్మణ్ అన్నారు. ఎస్.అన్నవరంలోని సీతరాజు వీధి, కొత్త సూరవరంలో శాంతి నగర్, బ్రహ్మణ వీధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి గురువారం ఆయన భూమి పూజ చేశారు. వారం రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్టు తెలిపారు. వైస్ ఎంపీపీ బోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కుసనం దొరబాబు, వంగలపూడి అప్పారావు, వంగలపూడి వాసు, వంగలపూడి కృష్ణారావు, కీర్తి బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మధుశేఖర్ పాల్గొన్నారు.

### 'ఆడుదాం..ఆంధ్రా'ను విజయవంతం చేయాలి

**ప్రత్తిపాడు:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'ఆడుదాం.. ఆంధ్రా' క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఎంవీఆర్ కుమార్‌బాబు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం 'ఆడుదాం ఆంధ్రా' నిర్వాహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, షటిల్ వంటి క్రీడలకు అనువుగా మైదానాలను (కోర్టులను) సిద్ధం చేయాలని ఆదేశించారు. సచివాలయ స్థాయిలో ఈ నెల 26 నుంచి జనవరి 9 వరకూ, మండల స్థాయిలో జనవరి 10 నుంచి 23 వరకు, నియోజకవర్గ స్థాయిలో జనవరి 24 నుంచి 30వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తారని చెప్పారు.